క్లుప్తంగా

22లోగా పనులు పూర్తిచేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: పూసాల రోడ్డు పనులను ఈనెల 22 లోగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పట్టణంలోని పూసాల రోడ్డు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ప్రజల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే వివరించారు. మున్సిపల్ కమిషనర్ రమేశ్, నాయకులు అంతటి అన్నయ్యగౌడ్, మినుపాల ప్రకాశ్‌రావు, శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, అబ్బయ్యగౌడ్, చిలుక సతీశ్, దామోదర్‌రావు, కిశోర్, రఫిక్, శ్రీనివాస్‌గౌడ్, అమిరిశెట్టి తిరుపతి, రాజలింగం రవీందర్, రాజయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు

మంథని: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో మంజూరైన 33 ఇళ్లకు హౌసింగ్ ఏఈ అంకూస్ అలీ బుధవారం ముగ్గు పోశారు. ఇళ్ల నిర్మాణం త్వరగా చేపట్టాలని లబ్ధిదారులను కోరారు. ఇళ్లు పూర్తయిన వెంటనే బిలుల్లు వస్తాయని ఏఈ తెలిపారు.

నిబంధనలకు లోబడే మున్సిపల్ టెండర్లు

గోదావరిఖని: నిబంధనలకు లోబడి టెండర్లలో పాల్గొంటే కొంత మంది గిట్టని వారు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని రామగుండం మున్సిపల్ కాంట్రాక్టర్లు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆన్‌లైన్ టెండర్లలో పాల్గొని నిబంధనల ప్రకారం తక్కువ కోట్ చేసిన వారికే టెండర్లు కేటాయించారని ఆరోపించారు. కొన్నేళ్లుగా పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఈక్రమంలో స్థానిక కాంట్రాక్టర్లకు పనులు కేటాయిస్తే కావాలనే తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. స్థానిక మాజీ కార్పొరేటర్ భర్త ఇబ్బందులు పెడుతున్నాడన్నారు. సమావేశంలో కాంట్రాక్టర్లు కూర్మ శ్రీనివాస్, కృపాకర్, రజనీకాంత్, విశ్వతేజ, సాంబమూర్తి, ప్రతాపరెడ్డి, రవి, శశికాంత్, సదానందం పాల్గొన్నారు.

ఆలయానికి సోలార్ సీసీ కెమెరా

ధర్మారం: మండలంలోని నందిమేడారంలోని అమరేశ్వరాలయంలో సోలార్ సీసీ కెమెరాలను బుధవారం ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ ట్రస్టు కోఆర్డినేటర్ వేల్పుల నాగరాజు అందించారు. ఇటీవల ఆలయంలో దొంగలు హుండీని ఎత్తుకెళ్లిన నేపథ్యంలో ఆలయ చైర్మన్ ఆవుల రాజేశం విజ్ఞప్తి మేరకు సోలార్ సీసీ కెమెరాలు అందించినట్లు నాగరాజు తెలిపారు.

ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు



జెండా వందనం చేస్తున్న కమిషనర్ రమేశ్

సుల్తానాబాద్: ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు అందేలా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ రమేశ్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్‌రావు ఆదేశించారు. మండల కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా బుధవారం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, సర్కిల్ కార్యాలయంలో సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రవణ్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ రాకేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఉచితంగా అందిస్తున్నారని రామగుండం కమిషనరేట్ సైబర్‌క్రైం సీఐ కృష్ణమూర్తి అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం తన చిన్ననాటి మిత్రుడు లింగు అనిల్‌కుమార్ సమకూర్చిన బ్యాగులను ఆయన విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ కేంద్రానికి కుట్టుమిషన్లు అందజేత

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో కొంతకాలంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రానికి అవసరమైన రెండు కుట్టుమిషన్లను బుధవారం పట్టణానికి ప్రముఖ సీనియర్ వైద్యుడు డాక్టర్ వెంకటేశ్వర్‌రావు అందించారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు స్వరూప్‌కిరణ్‌గౌడ్, సత్యం, శ్రీనివాసాచార్యులు, మురళీమోహన్, బొమ్మకంటి రవి, సతీశ్‌చంద్ర, కారుకూరి సుధాకర్, తారాబాయి, కవిత, శ్రీవాణి ఉన్నారు.



పెద్దపల్లిరూరల్: మున్సిపల్ ఆఫీసులో..



రామగుండం: అంతర్గాం తహసీల్ కార్యాలయంలో..



గోదావరిఖని: జాతీయ జెండా ఎగురవేస్తున్న కాంగ్రెస్ నాయకుడు బొంతల రాజేశ్



జూలపల్లిలో జాతీయ పతాకానికి జెండా వందనం చేస్తున్న తహసీల్దారు



ఓదెల: పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో..



ధర్మారం: జెండా ఎగురవేస్తున్న మార్కెట్ చైర్మన్



యైటింక్లయిన్‌కాలనీ: కాంగ్రెస్ నాయకులు



కమాన్‌పూర్ ఎంపీడీవో కార్యాలయంలో..



రామగిరి: జెండా ఆవిష్కరణలో జీఎం సుధాకర్‌రావు

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

గోదావరిఖని/పెద్దపల్లిరూరల్/యైటింక్లయిన్‌కాలనీ/రామగుండం/కాల్వశ్రీరాంపూర్/కమాన్‌పూర్/ఎలిగేడు/సుల్తానాబాద్‌రూరల్/ధర్మారం/రామగిరి/ముత్తారం/ఓదెల/జూలపల్లి: జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



కాల్వశ్రీరాంపూర్‌లో..



సుల్తానాబాద్‌రూరల్: జెండా వందనం చేస్తున్న సీఐ సుబ్బారెడ్డి, పోలీసు సిబ్బంది

వార్డు ఆఫీసర్లు అందుబాటులో ఉండాలి

కోల్‌సిటీ: వార్డు ఆఫీసర్లు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ ఆదేశించారు. కొంతమంది వార్డు ఆఫీసర్లు గ్రామ పరిపాలనాధికారులుగా నియామకమై బదిలీ అయిన నేపథ్యంలో, నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఇతర సిబ్బందితో ఆయా స్థానాలను కమిషనర్ భర్తీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ డివిజన్‌లో మున్సిపల్ సేవలు సమర్థంగా అందించడంలో పూర్తి బాధ్యత వార్డు ఆఫీసర్లదేనన్నారు. ఆస్తి పన్ను, నల్లాబిల్లులు, ట్రేడ్ లైసెన్స్ రుసుములు కూడా వసూలు చేయాలని సూచించారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ వార్డు ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పని చేయాలని ఆదేశించారు. సమావేశంలో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శంకర్‌రావు, ఖాజా, వార్డు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ అరుణశ్రీ

కార్పొరేట్ టార్గెట్ కమిటీ పర్యటన



సమావేశంలో మాట్లాడుతున్న జీఎంలు

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల్లో బుధవారం కార్పొరేట్ టార్గెట్ కమిటీ పర్యటించింది. కార్పొరేట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ విభాగం జనరల్ మేనేజర్, కమిటీ కన్వీనర్ ఎ.మనోహర్, ఉపరితల గనుల విభాగం జనరల్ మేనేజర్ డీవీఎస్ సూర్యనారాయణరాజు, భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ రఘురాంరెడ్డి, ఐఅండ్‌పీఎం విభాగం జనరల్ మేనేజర్ శ్రీహరి, ఐఈ విభాగం ఏజీఎం సీహెచ్.వెంకయ్యతో పాటు ఇతర కమిటీ సభ్యులు జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావుతో సమావేశం నిర్వహించారు. 2026–27కు నిర్దేశించాల్సిన లక్ష్యం, ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి, రవాణా ఓబీ (మట్టి వెలికితీత) మొదలగు అంశాలపై చర్చించారు. ఏరియా ఇంజినీర్లు వై.విజయశేఖరబాబు, కె.యాదయ్య, ఎస్‌వోటూ జీఎం ఎం.రాంమోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి.ఫాంటింగ్, కె.జనార్దన్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

19న గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్

రామగిరి: గైర్హాజరు ఉద్యోగులకు ఈ నెల 19న కౌన్సెలింగ్ నిర్వహిస్తామని అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు తెలిపారు. కార్పొరేట్ కార్యాలయం వారి ఆదేశాల మేరకు అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలోని అడ్రియాల లాంగ్‌వాల్ గనిలో విధులు నిర్వహిస్తూ 2025లో జనవరి నుంచి ఆగస్టు వరకు 80 మస్టర్ల కంటే తక్కువ హాజరు నమోదు చేసిన ఉద్యోగులకు సెంటినరీకాలనీలోని సీఎస్‌సీఓఏ క్లబ్ నందు 19న ఉదయం 9గంటల నుంచి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున సదరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో గైర్హాజర్‌కు సంబంధించిన ధ్రువపత్రాలను వెంట తీసుకొని, ఉదయం 8గంటలకు రిపోర్ట్ చేయాలని, ఈ కౌన్సెలింగ్‌కు తప్పకుండా హాజరుకావాలని సూచించారు.

సంక్షిప్త వార్తలు

• ట్రాన్స్‌ఫర్ డ్యూటీ ఫండ్ టెండర్లలో అవకతవకలు

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలో రూ.13కోట్ల 13 లక్షలకు చెందిన ట్రాన్స్‌ఫర్ డ్యూటీ ఫండ్స్ టెండర్లలో అవకతవకలు జరిగినట్లు మాజీ కార్పొరేటర్ నగురూరి సుమలత మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఏడు ప్యాకేజీల కింద పిలిచిన ఈ టెండర్లలో అధికారులతోపాటు కాంట్రాక్టర్లు కుమ్మక్కై పనులను దక్కించుకున్నారని ఆరోపించారు. అతి తక్కువ పర్సంటేజీ లెస్‌తో, నిబంధనలకు విరుద్ధంగా అనర్హులైన కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారని తెలిపారు. ఈ టెండర్లపై ఉన్నతాధికారులు, విజిలెన్స్ విభాగం అధికారులు విచారణ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

• ఎంపీగా వివరాలడిగితే ఎందుకివ్వరు?

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని రామగుండం ఎయిర్‌పోర్టు, ఈఎస్ఐ ఆసుపత్రి వివరాలు అడిగితే ఎందుకివ్వడం లేదు, ఎంపీ సమాచారం అడిగితే ఇవ్వొద్దని ఏమైనా ఆదేశాలున్నాయా.. అంటూ కలెక్టర్ శ్రీహర్ష తీరుపై ఎంపీ వంశీకృష్ణ మండిపడ్డారు. జిల్లా ప్రభుత్వాసుపత్రిలో జరిగిన కార్యక్రమం సందర్భంగా కలెక్టర్‌ను ఎంపీ ప్రశ్నించారు. ప్రజాసేవకుడిగా ప్రజలకు సంబంధించిన సమస్యలపై సమాచారం అడిగితే స్పందించకపోవడం సరికాదన్నారు. ఎంపీగా తనకే ఈ పరిస్థితి ఎదురైతే సామాన్యుల సంగతేంటన్నారు.

• పశువులు రోడ్లపైకి రాకుండా జాగ్రత్తలు తీసుకోండి

కోల్‌సిటీ: పశువులు రోడ్లపై సంచరించకుండా యజమానులు తీసుకెళ్లాలని నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్లపై సంచరిస్తున్న పశువులను గోశాలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. మూడురోజుల్లోగా యజమానులు తమ పశువులను తీసుకెళ్లాలన్నారు. లేకపోతే రోడ్లపై సంచరిస్తున్న వాటిని గోశాలకు తరలిస్తామని పేర్కొన్నారు. పశువులను తిరిగి యజమానులకు అప్పగించడం కుదరదని స్పష్టం చేశారు.

• పత్తి రైతులు వివరాలు నమోదు చేసుకోవాలి

పాలకుర్తి: మండలవ్యాప్తంగా పత్తి పంట సాగుచేసిన రైతులు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలంటే తమ వివరాలను 'కాపాస్ కిసాన్' యాప్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ సూచించారు. ఈ యాప్‌లో రైతులు వ్యక్తిగతంగా వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని, అప్పుడు మాత్రమే సీసీఐ కేంద్రాల్లో రైతులు తాము పండించిన పత్తిపంట విక్రయించే అవకాశం ఉంటుందన్నారు.

• వద్కాపూర్–కీచులాటపల్లె వంతెనకు నిధులు మంజూరు

జూలపల్లి: రెండు గ్రామాల ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. మండలంలోని వద్కాపూర్ నుంచి కీచులాట పల్లెకు వెళ్లే దారిలో శివ చెరువు కింద మత్తడి వాగుపై లోలెవల్ వంతెన నిర్మాణానికి రూ.50లక్షల నిధులను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారవు మంజూరు చేయించారని జూలపల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ్ర సంతోష్ తెలిపారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకుని ఎమ్మెల్యే చేతుల మీదుల శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు, సమస్య వివరించిన ధూళికట్ట సింగిల్ విండో వేణుగోపాలరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

• బీజేపీ సేవా పక్వాడ అభియాన్..

ఎలిగేడు: బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో సేవా పక్వాడ అభియాన్ కార్యశాల నిర్వహించారు. పీఎం మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వరకు సేవా పక్వాడ అభియాన్ నినాదంతో సేవలే లక్ష్యంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు. ఎలిగేడు బస్టాండు ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు గాదె రంజిత్‌రెడ్డి, నాయకులు గర్రెపల్లి నారాయణస్వామి, సేవా పక్వాడ మండల కన్వీనర్ చౌదరి తిరుపతియాదవ్, కోకన్వీనర్లు అడ్డగుంట తిరుపతిగౌడ్, ఆసంపల్లి రవి, మల్లారపు అంజయ్య, గుజ్జుల మల్లారెడ్డి, కొత్తిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, రాయపాక మనోహర్, కీర్తి లింగమూర్తి, కోడూరి శ్రీనివాస్, రాజయ్య, సురేందర్‌రెడ్డి, గంగయ్య, పరశురామ్‌గౌడ్, కిరణ్, రాజు పాల్గొన్నారు.

• మంథనిలో బీఆర్ఎస్ నాయకుల నిరసన

మంథని: మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు ప్రాణహాని ఉందని బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పుట్ట మధు ఇంటి ముట్టడిని నిరసిస్తూ మంథని ప్రధాన చౌరస్తాలో బుధవారం ధర్నా నిర్వహించారు.

ముత్తారంలో..

మంథని: ముత్తారంలోని అడవిశ్రీరాంపూర్ చౌరస్తాలో బుధవారం బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు పుట్టమధు ఇంటిని ముట్టడించడాన్ని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడి అధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబు దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఎదుట..

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట బీఆర్ఎస్ నాయకులు బుధవారం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇంటిని ముట్టడి చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు.

• దాడి చేయడం హేయమైన చర్య

రామగిరి: మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు ప్రాణహాని ముప్పు పొంచి ఉందని, పుట్ట మధు ప్రాణ రక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేశీ రవీందర్ అన్నారు. బుధవారం సెంటినరికాలనీ మార్కెట్ చౌరస్తాలోని అంబేడ్కర్ పూలే విగ్రహాలకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్షీరాభిషేకం నిర్వహించారు.

• బలహీన వర్గాలను పట్టించుకోని మంత్రి

మంథని: మంథనిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, బడుగు బలహీన వర్గాలను మంత్రి శ్రీధర్‌బాబు పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి ఆరోపించారు. ముత్తారం మండల కేంద్రంలోని అడవిశ్రీరాంపూర్ చౌరస్తాలో బుధవారం ధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటి ఎదుట కాంగ్రెస్ నాయకులు ధర్నా పేరుతో దాడికి దిగడం సరైంది కాదన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

మంథని: మంథనిలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోదీ పుట్టిన రోజు వేడుకలు, విశ్వకర్మ జయంతి నిర్వహించారు. స్థానిక గాంధీచౌక్‌లో జెండా ఎగురవేశారు.

జూలపల్లి: బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో జూలపల్లిలో విమోచన దినోత్సవం నిర్వహించారు.

మంథని: ముత్తారంలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం విమోచన దినోత్సవం జరుపుకున్నారు. జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. అలాగే ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు.

తెలంగాణ విమోచన దినోత్సవం



జెండావిష్కరణలో బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లిరూరల్: బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్)లో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ జాతీయ జెండాను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. నాయకులు ఉప్పు రాజ్‌కుమార్, మోబిన్, పూదరి చంద్రశేఖర్, శ్రీధర్, జావేద్, రవీందర్ పాల్గొన్నారు.

మహిళలకు వైద్య పరీక్షలు

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వాస్థ్ నారీ స్వశక్తి పరివార్‌లో భాగంగా బుధవారం మహిళలకు చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన వైద్యపరీక్షలను వైద్యులు పల్లవి, సంపత్‌రెడ్డి నిర్వహించారు.



రోడ్డుపై గుంతలు పూడ్చివేత

కమాన్‌పూర్: మండలంలోని పేంచికల్‌పేట గ్రామం అంబేడ్కర్ చౌరస్తా నుంచి గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లే దారిపై ఏర్పడిన గుంతలను పూడ్చివేయించారు. రహదారిపై గుంతలతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు అనే కథనం బుధవారం 'సాక్షి'లో ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి ప్రవళిక రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చివేయించారు. సమస్యను పరిష్కరించిన 'సాక్షి'కి వాహనదారులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

22 వరకు పరిశుభ్రత కార్యక్రమాలు



స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయిస్తున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: స్థిరమైన జీవనశైలి ప్రోత్సహించడమే లక్ష్యంగా పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ పేర్కొన్నారు. జీఎం కార్యాలయంలో బుధవారం పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు. సింగరేణిలో ఈనెల 17 నుంచి వచ్చేనెల 2వరకు స్వచ్ఛోత్సవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్విరాన్మెంట్ అధికారి మల్లికార్జున్‌యాదవ్, ఐఈడీ ఏజీఎం ఆంజనేయులు, క్వాలిటీ అధికారి బ్రహ్మాజీ, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి పాల్గొన్నారు.

ఆర్జీ–2 ఏరియాలో..

స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాల్లో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆర్జీ–2 ఎస్‌వోటూ జీఎం రాముడు కోరారు. కార్యక్రమంలో సురేశ్‌బాబు, సంతోష్‌కుమార్, అరవిందరావు, ధనుంజయ్, మురళీకృష్ణ, సునీత పాల్గొన్నారు.

స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం ప్రారంభం

రామగిరి: కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని బుధవారం జీఎం కార్యాలయంలో ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం అధికారులతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్‌రెడ్డి, ఏపీఏ ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్‌వోటూ జీఎం ఎం.రాంమోహన్, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, విభాగాధిపతులు బి.సుదర్శనం, జనార్దనరెడ్డి, రాజేంద్ర కుమార్, సి.జె.సురేఖ, ఐలయ్య, షబ్బిరుద్దీన్ పాల్గొన్నారు.

హెచ్ఎంఎస్ బలపరుస్తున్న సీఐటీయూని గెలిపించండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్ఎంఎస్ బలపరుస్తున్న సీఐటీయూ అనుబంధ ఎన్టీపీసీ యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ చుక్క గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి కోరారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లోని ఎన్నికల కార్యాలయంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ ఉపేందర్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని చుక్క గుర్తు పోస్టర్‌ను ఆవిష్కరించారు. 2027న వేతన ఒప్పందం జరగాల్సి ఉన్నందున కార్మికుల పక్షాన పోరాడే సీఐటీయూ అనుబంధ ఎన్టీపీసీ యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ గుర్తు అయిన చుక్క గుర్తుపై ఉద్యోగులు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి, బిక్షపతి, ఈదునూరి భూమయ్య, రాజేశ్వర్, బిక్షపతి, గణేశ్, వీరయ్య పాల్గొన్నారు.



ధర్మారం: పూజల్లో మంత్రి లక్ష్మణ్‌కుమార్



పెద్దపల్లిరూరల్: అప్పన్నపేటలో..

విశ్వకర్మ జయంతి

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్/జూలపల్లి/జ్యోతినగర్/కాల్వశ్రీరాంపూర్/కమాన్‌పూర్/ఎలిగేడు/సుల్తానాబాద్‌రూరల్/ధర్మారం/యైటింక్లయిన్‌కాలనీ/ఓదెల: విశ్వకర్మ జయంతి ఉత్సవాలను బుధవారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూజలు చేసి జెండా ఆవిష్కరించారు.



సుల్తానాబాద్‌లో..



రామగుండం: అంతర్గాం పీహెచ్‌సీలో రక్తదాన శిబిరం



ధర్మారంలో వేడుకలు

ప్రధాని జన్మదిన వేడుకలు



యైటింక్లయిన్‌కాలనీ: పీఎం మోదీ ఫేస్ మాస్క్‌తో బీజేపీ నాయకులు

రామగుండం/ధర్మారం/ఓదెల/యైటింక్లయిన్ కాలనీ/కమాన్‌పూర్: జిల్లావ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో బీజేపీ ఆధ్వర్యంలో పీఎం మోదీ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. పలువురు నాయకులు రక్తదానం చేశారు.